

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీద బాలరాజు | శుక్రవారం 13-06-2025 | సంపుటి - 24 | సంచిక - 42 | రూ : 4 | పేజీలు: 8

## చిన్న పిల్లల్లో వచ్చే డయేరియాకి భారత్ బయోటెక్ టీకా!

- జీఎస్‌కేతో భాగస్వామ్యం

**జూన్ 12 :** చిన్న పిల్లల్లో బ్యాక్టీరియా వల్ల వచ్చే డయేరియాకు టీకాను అభివృద్ధి చేయటానికి బహుళజాతి ఫార్మా కంపెనీ జీఎస్‌కే పీఎల్‌సీతో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జట్టు కట్టింది. తద్వారా షిగెల్లా టీకా క్యాండిడేట్ అయిన 'ఆల్ట్‌సోన్‌ఫ్లెక్స్ 123' అభివృద్ధిలో కీలకమైన భాగస్వామి కానుంది. ఆల్ట్‌సోన్‌ఫ్లెక్స్ 123పై నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో ఎంతో సానుకూలమైన ఫలితాలు వచ్చాయి. ఆఫ్రికా దేశాల్లో నిర్వహించిన రెండో దశ పరీక్షల్లో భద్రతపరంగా ఎటువంటి సవాళ్లు కనిపించలేదు. నిర్దేశిత వ్యాధి నిరోధకతనూ ఈ టీకా ప్రదర్శించినట్లు స్పష్టమైంది. ఆల్ట్‌సోన్‌ఫ్లెక్స్ 123 టీకా క్యాండిడేట్‌ను జీఎస్‌కే ఆవిష్కరించింది. దీన్ని అభివృద్ధి చేసి,

తరువాయి 2లో

BHARAT BIOTECH

## పోచంపల్లి వస్త్రాలు..
# సాంస్కృతిక చిహ్నాలు

- మరింత ప్రాచుర్యం కల్పించేందుకు చర్యలు
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



**జూన్ 12, హైదరాబాద్:** భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లిలో తయారయ్యే ఇక్కత్ వస్త్రాలు కేవలం చేనేత ఉత్పత్తులు మాత్రమే కాదని.. అవి దేశానికి సాంస్కృతిక చిహ్నాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. వీటికి మరింత ప్రాచుర్యం, మార్కెటింగ్ సదుపాయాలు తరువాయి 2లో

## భారత్ లక్ష్యంగా..
# కెనడాలో డ్రగ్స్ దందా

- ప్రాజెక్ట్ పెలికాన్‌లో బయటపడిన వాస్తవాలు

ఒట్టావా: భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు ఆజ్యం పోసేలా ఖలిస్థానీ సానుభూతిపరులు నిధుల సమీకరణ కోసం కెనడాలో భారీ ఎత్తున మాదకద్రవ్యాల దందాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కెనడా పోలీసులు చేపట్టిన 'ప్రాజెక్టు పెలికాన్' దర్యాప్తులో ఈ మేరకు కీలక విషయాలు బయటపడ్డాయి. నిందితులు మాదకద్రవ్యాలను తరలించడం కోసం అమెరికాకెనడా మధ్య ఉన్న వాణిజ్య ట్రక్కుల రవాణా మార్గాన్ని వినియోగిస్తున్నట్లు గుర్తించారు. వీరికి మెక్సికన్ ముఠాలతో సన్నిహిత సంబంధాలున్నాయని పోలీసులు వెల్లడించారు.

తరువాయి 2లో



# 'శ్రీ పాదం'.. దివ్య పాదం

- తల్గిగ్గా, నడకకు వీలుగా కృత్రిమ కాళ్ల తయారీ
- తెలుగు రాష్ట్రాల దివ్యాంగులకు రోటరీ క్లబ్ ఊతం
- 130 మందికి నేడు మంత్రి లోకేశ్ చేతుల మీదుగా పంపిణీ



**జూన్ 12, అమరావతి:** రోడ్డు ప్రమాదాలు, కరెంట్ షాక్‌లు, ఇన్ఫెక్షన్ల వల్ల కాళ్లు కోల్పోయివారు ఇతరుల సాయంతోనో, చేతికర్ర ఉతంగానో కష్టంగా బతుకీడుస్తుంటారు. వారికి కృత్రిమ కాళ్లు అమర్చినా, రోజువారీ పనులకు ఆటంకాలెన్నో! ఈ సమస్యను అధిగమించేలా తక్కువ బరువు, మెరుగైన పనితీరుతో కృత్రిమ కాళ్లను తయారుచేసి సంయుక్తంగా పంపిణీ చేస్తున్నాయి మంగళగిరి జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్‌లు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 130 మంది దివ్యాంగులకు 'శ్రీ పాదం' ప్రాజెక్టు పేరుతో మంగళగిరిలో ఈనెల 13న మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా 'ప్రభ ఫుట్'లను అందించనున్నాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో ఉన్న షా కేఎల్ డఫ్ అండ్ డంబ్ ట్రస్ట్ సంస్థ 'ప్రభ ఫుట్' తయారుచేస్తోంది. అక్కడి పీఎన్ఆర్ సొసైటీ డిజైన్ చేసి, పేటెంట్ పొందిన ఈ కృత్రిమ కాళ్లు మోకాలి మెకానిజంతో రూపొందుతున్నాయి. వీటి తయారీపై దివ్యాంగులకు ఉచిత శిక్షణ

తరువాయి 2లో

# సాక్షి ఛానల్‌లోనే నాకు గుర్తింపు

- అందుకే అమరావతి మహిళలపై అలా మాట్లాడా
- చంద్రబాబు, తెదేపాపై నాకు తీవ్ర వ్యతిరేక భావన ఉంది
- అందువల్లే సాక్షిలో చర్చలకు నన్ను పిలుస్తున్నారు
- నా వ్యాఖ్యలపై మా కుటుంబ సభ్యులూ అభ్యంతరం చెబుతున్నారు
- పోలీసుల విచారణలో వీవీఆర్ కృష్ణంరాజు వెల్లడి



2లో



## ఒక పథకానికి ఒక్క రోజులో
# రూ.10వేల కోట్లు.. రికార్డే!

- ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు
- నలుగురు పిల్లలున్న తల్లులు 20,053 మంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- వైకాపా విషప్రచారం చేస్తోందని మండిపాటు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోకలు కత్తిరిస్తానని హెచ్చరిక

**జూన్ 12, అమరావతి:** తల్లికి వందనం పథకం కింద గురువారం ఒక్కరోజే రూ.10వేల కోట్లు విడుదల చేయడం ప్రజలకు ఇచ్చిన హామీల్ని ఎన్ని ఇబ్బందులున్నా అమలుచేయాలన్న తమ సంకల్పానికి నిదర్శనమని చంద్రబాబు తెలిపారు. "ఈ పథకం కింద 67లక్షల మంది విద్యార్థులకు... ఈ ఏడాది రూ.10,091 కోట్లు వెచ్చిస్తున్నాం. దానిలో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళుతుంది. గత ప్రభుత్వం 42,61,965 మందికి అమ్మఒడి అమలుచేస్తే... మేం

తరువాయి 2లో

## ఇరాన్‌పై..
# యుద్ధ మేఘం!

- అణు స్థావరాలపై దాడికి ఇజ్రాయెల్ సిద్ధం
- ప్రతి దాడికి ఇరాన్ ఏర్పాట్లు
- పశ్చిమాసియా నుంచి బలగాలను ఖాళీ చేయిస్తున్న ట్రంప్

**జూన్ 12 :** ప్పటికే రెండు యుద్ధాలతో అతలాకుతలమవుతున్న ప్రపంచానికి మరో యుద్ధ ముప్పు ముంచుకొస్తోంది. పశ్చిమా సియాలోనే ఈ యుద్ధ మేఘం కమ్ముకుంటోంది. ప్రపంచ దేశాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ గాజాపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్..

తరువాయి 2లో



# విహంగ విస్ఫోటం...





- అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- 265 మంది మృతి
- అందులోని 229 మంది ప్రయాణికులు.. 12 మంది సిబ్బంది దుర్మరణం
- వైద్యకళాశాల సముదాయంపై పడటంతో మరో 24 మంది మృత్యువాత
- మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ
- విమానం నుంచి ప్రాణాలతో బయటపడింది ఒక్కరే
- లండన్‌కు బయల్దేరిన నిమిషాల్లోనే దుర్ఘటన

2లో

## చిన్న పిల్లల్లో వచ్చే డయేరియాకి భారత్ బయోటెక్ టీకా!

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిస్థాయి టీకాగా రూపుదిద్దే పనిలో ఇకపై భారత్ బయోటెక్ భాగస్వామి కానుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా లైసెన్సు పొందిన షిగెల్లా టీకా ఏదీ లేదు. ప్రస్తుతానికి క్లినికల్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి టీకాగా గుర్తింపు పొందే అవకాశం 'ఆల్ట్‌సోన్‌ఫ్లెక్స్ 123' టీకా క్యాండిడేట్‌కే కనిపిస్తోంది. ఇది అత్యాధునికమైన జీఎంఎంఏ (జనరలైజ్డ్ మాడ్యూల్స్ ఫర్ మెంబ్రేన్ యాంటీజెన్స్) టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ మీద రూపుదిద్దుకుంటోంది. వ్యాధి నిరోధకత సాధించడం కోసం బ్యాక్టీరియాలోని బాహ్య మెంబ్రేన్‌ల ద్వారా వ్యాధి నిరోధక వ్యవస్థకు ఓయాంటీజెన్ పంపించడం ఈ సాంకేతిక పరిజ్ఞానంలోని ప్రత్యేకత.

**మూడో దశ క్లినికల్ పరీక్షల అనంతరం ఉత్పత్తి**

అత్యాధునికమైన టీకాను ఆవిష్కరించటానికి తాము సిద్ధమవుతున్నట్లు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల తెలిపారు. తద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో చిన్న పిల్లల ప్రాణాలు కాపాడగలమని పేర్కొన్నారు. ఈ టీకా క్యాండిడేట్‌పై మూడో దశ క్లినికల్ పరీక్షలను భారత్ బయోటెక్ చేపట్టనుంది. ఆ తర్వాత అవసరమైన అనుమతులు తీసుకొని టీకాను భారీస్థాయిలో ఉత్పత్తి చేస్తుంది. షిగెల్లా డయేరియా ఎంతో ప్రమాదకరమైందని జీఎస్‌కే చీఫ్ గ్లోబల్ హెల్త్ ఆఫీసర్ థామస్ బ్రూర్ తెలిపారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పిల్లల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఈ వ్యాధికి తక్కువ ఖర్చులో టీకాను అందించటం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ విషయంలో భారత్ బయోటెక్‌తో కలిసి పనిచేయటానికి తాము ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

## 'శ్రీ పాదం'.. దివ్య పాదం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. తద్వారా వారికి ఉపాధి చూపించారు. తక్కువ బరువు, దృఢమైన ప్లాస్టిక్ పదార్థంతో కూడిన పాలీప్రొపైలిన్‌తో ఈ కృత్రిమ కాళ్లు రూపొందిస్తారు. వీటి కీళ్ల భాగాలకు స్టీల్, పాదం భాగంలో పాలీయూరిథేన్ ఫోమ్ వినియోగిస్తారు. కృత్రిమ కాలితో శరీరానికి ఇబ్బంది లేకుండా, నిరంతరం పట్టి ఉంచేలా బెల్టులు, మృదువైన లైనర్లు అమర్చుతారు. ఈ ప్రభ ఫుట్ బరువు కేవలం రెండు కిలోలే. వీటిని అమర్చడం ద్వారా నడకలో సౌకర్యంతో పాటు కాళ్లు మడుచుకుని కూర్చునేందుకు, మెట్లు ఎక్కేందుకు, సైకిల్, ఇతర వాహనాలు తొక్కేందుకు ఇబ్బంది ఉండదు. మోకాలి పైకి అమర్చే కాలు రూ.13,600 ఖరీదు ఉంటే, మోకాలి కిందికి ఉన్నవాటి ధర రూ.6,300. సాధారణంగా ఎలక్ట్రానిక్ సెన్సర్లతో పనిచేసే బయానిక్ కృత్రిమ కాలి ధర రూ.312 లక్షల వరకు ఉంటుంది. ఇంత వెచ్చించి సామాన్యులు కొనుక్కోలేరు. జైపుర్ ఫుట్ తక్కువ ధరకే దొరుకుతున్నా, దాని బరువు ఎక్కువ. మోకాలి పైభాగం నుంచి జైపుర్ కాలు అమర్చాలంటే రూ.34 వేలు అవుతుంది. బరువు నాలుగైదు కిలోలు. మోకాలి కింది నుంచి అమర్చాలంటే రూ.23 వేలకు దొరుకుతున్నా, బరువు మూణ్నాలుగు కిలోల వరకు ఉంటుంది.

## భారత్ లక్ష్యంగా.. కెనడాలో డ్రగ్స్ దందా

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 47.9 మిలియన్ డాలర్ల విలువైన 479 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. భారతీయ మూలాలున్న ఏడుగురు సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేశారు. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ మద్దతుతోనే ఈ ఖలిస్థానీ ముఠాలు మెక్సికో నుంచి వచ్చే కొకైన్‌ను ఎగుమతి చేస్తున్నట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు అఫ్గానిస్థాన్ నుంచి వచ్చే హెరాయిన్ నుంచే ఐఎస్ఐ తన కార్యకలాపాలకు నిధులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

**గతేడాది నుంచే నిఘా..**

గతేడాది డిసెంబర్‌లో అమెరికాలోని ఇలినోయిలో భారతీయ మూలాలున్న ఇద్దరు కెనడావాసులు అరెస్టయ్యారు. వారు వోల్వో ట్రక్కులో తరలిస్తున్న కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిలో భాగంగా అమెరికాకెనడా మధ్య వాణిజ్య ట్రక్కులు ప్రయాణించే మార్గాలపై నిఘా ఉంచారు. ఈ ఏడాది ఫిబ్రవరి మే మధ్య విండ్‌సర్‌లోని అంబాసిడర్ వంతెన వద్ద 127 కేజీలు, పాయింట్ ఎడ్వర్డ్‌లోని బ్లూవాటర్ వంతెన సమీపంలో 50 కేజీల కొకైన్‌ను స్వాధీనం చేసుకొన్నారు.

## ఇరాన్‌పై యుద్ధ మేఘం!

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్‌పైనా దాడులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఆ దేశంలోని అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకోవాలని భావిస్తోంది. ఈ విషయంలో అమెరికా మాటను వినేందుకూ ఇజ్రాయెల్ సిద్ధంగా లేకపోవడం గమనార్హం. మరోవైపు దీనిని తిప్పికొట్టేందుకు ఇరాన్ అదే స్థాయిలో ఏర్పాట్లు చేసుకుంటోంది. వందల బాలిస్టిక్ క్షిపణులను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో యుద్ధం ఎటు దారితీస్తుందోనన్న భయాందోళనలు ప్రపంచమంతటా వ్యక్తమవుతున్నాయి. వాషింగ్టన్, టెల్ అవీవ్, టెహ్రాన్: పశ్చిమాసియాలో మరో యుద్ధానికి రంగం సిద్ధమవుతోంది. తమ వ్యతిరేక శక్తులకు సహకారం అందిస్తుందనే కోపంతో ఇరాన్‌లోని అణు స్థావరాలే లక్ష్యంగా దాడులు చేయడానికి ఇజ్రాయెల్ సన్నాహాలు చేసుకుంటోంది. ఆదివారం అమెరికాతో ఇరాన్ చర్చల తర్వాత ఈ దాడులు జరిగే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు చేస్తే ప్రతి దాడులకు ఇరాన్ సిద్ధమవుతోంది. ఆ దేశంపై వందల డ్రోన్లను ప్రయోగించడంతోపాటు పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై దాడులు చేయాలని భావిస్తోంది. దీంతో పశ్చిమాసియాలోని స్థావరాల్లో ఉన్న సైనికులను ఖాళీ చేయించడంతోపాటు రాయబార కార్యాలయాల సిబ్బందిని తగ్గించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలిచ్చారు.

**కొద్ది రోజుల్లోనే..**

ఇరాన్‌పై కొద్ది రోజుల్లోనే దాడులు చేస్తామని ఇజ్రాయెల్ వెల్లడించింది. అమెరికా సాయం లేకుండానే ఈ దాడులు జరగనున్నాయి. ఆదివారం అమెరికా, ఇరాన్ మధ్య అణు చర్చలు పూర్తయ్యాక ఈ దాడులు జరిగే అవకాశముందని అమెరికా అధికారులు వెల్లడించారు. ఈ దిశగా ఇజ్రాయెల్ సన్నాహాలు చేస్తోందని వివరించారు. ఇరాన్‌తో అమెరికా ఒప్పందం చేసుకోవడంపై ఇజ్రాయెల్ ప్రధాని విముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ దాడులపై తమ మిత్ర దేశం తమను హెచ్చరించిందని ఇరాన్ అధికారి ఒకరు గురువారం తెలిపారు. ఈ ఉద్రిక్తతలు తమ అణు హక్కుల విషయంలో మార్పులకు కారణం కాబోతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అణు శుద్ధి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని అమెరికాకు ఇరాన్ తేల్చి చెప్పబోతున్నట్లు సమాచారం. మరోవైపు ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నజీర్జాదే బుధవారం తెలిపారు. దీంతోపాటు ఇజ్రాయెల్‌పై వందల బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేస్తామని స్పష్టంచేశారు.

**అమెరికా అప్రమత్తం**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇజ్రాయెల్, ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా నుంచి తమ సైనిక, ఇతర సిబ్బందిని తగ్గించుకోవాలని నిర్ణయించారు.

# విహంగ విస్ఫోటం

(మొదటి పేజీ తరువాయి)

అహ్మదాబాద్: గగనంలో ఘోరం.. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ విమానం గురువారం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. మధ్యాహ్నం 1.38 గంటలకు టేకాఫ్ అయిన విమానం ఇంకా విమానాశ్రయానికి దగ్గర్లో ఉన్నప్పుడే ఏదో సమస్య తలెత్తడంతో పైలట్లు పూర్తిస్థాయి అత్యవసర పరిస్థితిని ప్రకటించే 'మేడే కాల్' ఇచ్చారు. అది అకస్మాత్తుగా కిందికి దిగిపోవడం మొదలైంది. పైలట్లతో సంప్రదించడానికి గగనతల రద్దీ నియంత్రణ (ఏటీసీ) విభాగం ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదు. తిరిగి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకునేందుకు ప్రయత్నించిన ఏఐ171 విమానం.. అత్యంత తక్కువ ఎత్తుకు వచ్చి, కొన్ని సెకన్లలోనే విమానాశ్రయ వెలుపల మేఘానీనగర్‌లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోయింది. అగ్నిగోళాన్ని తలపించేలా మంటలు చెలరేగాయి. దట్టమైన నల్లని పొగలు అలముకున్నాయి. దుర్ఘటన జరిగినప్పుడు విమానంలో 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు సహా 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్క ప్రయాణికుడు గాయాలతో బయటపడగా మిగిలినవారంతా ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ (68) కూడా ఉన్నారు. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు ఆయన వెళ్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది.

*** మెడికోలు సహా పౌరులపై మృత్యుపంజా**

విమానం కూలిన ప్రాంతంలోని బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయం బాగా ధ్వంసమై, 24మంది మృత్యువాత పడ్డారని భావిస్తున్నారు. వారిలో ఎక్కువమంది మెడికోలు. మృతుల సంఖ్యను అధికారికంగా బయటపెట్టలేదు. ప్రమాద దృశ్యాన్ని మొబైల్ ఫోన్లో ఒకరు రికార్డు చేయగా అది నిమిషాల్లో వైరల్ అయింది. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 'విమాన ప్రమాదాల దర్యాప్తు మండలి' (ఏఏఐబీ) ద్వారా విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. దీంతో డీఎన్‌యే పరీక్ష ద్వారా వాటిని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించాలని నిర్ణయించినట్లు అమిత్ షా చెప్పారు. రాత్రి పొద్దుపోయే సమయానికి 265 మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అహ్మదాబాద్‌లో లోహ విహంగాలు ఇంత భారీ ప్రమాదానికి గురికావడం ఇది రెండోసారి. 1988 అక్టోబరు 19న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఈ విమానాశ్రయంలో దిగుతూ కుప్పకూలగా దానిలో ఉన్న 130 మందీ మృత్యువాత పడ్డారు. 625 అడుగుల ఎత్తులో ఉండగా.. 'ఫ్లైట్ రాడార్ 24' ప్రకారం లండన్ విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా ఏటీసీతో సంబంధాలు తెగిపోయాయి. మధ్యాహ్నం 1.39 సమయంలో పూర్తిగా కిందికి దిగిపోతూ మొదట ఓ చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. విమానంలో ఒక భాగం ఓ ఐదంతస్తుల భవంతిని ఢీకొట్టింది. ఆ సమయంలో పేలుడులాంటి శబ్దం వినిపించిందని, అప్పుడే విమానానికి, భవనానికి మంటలు అంటుకున్నాయని ప్రత్యక్ష సాక్షి తెలిపారు. ఈ బోయింగ్ డ్రీమ్ లైనర్‌లో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. 6,817 కిలోమీటర్ల ప్రయాణం కావడంతో విమానంలో 1,25,000 లీటర్ల పైచిలుకు ఇంధనం ఉంది. దీనికి మంటలు అంటుకోవడంవల్ల ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని, విపరీతమైన వేడి కారణంగా ఇంకెవరూ ప్రాణాలతో మిగిలే అవకాశం లేదని అమిత్‌షా చెప్పారు. దుర్ఘటనలో మరికొన్ని భవనాలూ దెబ్బతిన్నాయి. కొన్నింటికి ... వ్యాపించాయి. కార్లు సహా పలు వాహనాలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి అగ్నిమాపక శకటాలు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలను తరలించారు. మృతుల కుటుంబ సభ్యులను అహ్మదాబాద్‌కు తీసుకువెళ్లేందుకు దిల్లీ, ముంబయి నుంచి ఒక్కో ప్రత్యేక విమానాన్ని ఎయిరిండియా ఏర్పాటు చేసింది.

*** రూ.కోటి చొప్పున పరిహారం**

ప్రమాద ఘటనపై ఎయిరిండియా ఛైర్‌పర్సన్, టాటా సన్స్ గ్రూపు ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.కోటి చొప్పున పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. "ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది. ఆ బాధను వ్యక్తపరచడానికి మాటలు కూడా రావడం లేదు. ప్రమాదంలో ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి గ్రూపు తరఫున రూ.కోటి చొప్పున అందజేయనున్నాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం" అని చంద్రశేఖరన్ పేర్కొన్నారు.

# పోచంపల్లి వస్త్రాలు.. సాంస్కృతిక చిహ్నాలు

(మొదటి పేజీ తరువాయి)

కల్పించే దిశగా అహ్మదాబాద్‌లోని ఎన్ఐడీ, ఐఐటీల సహకారంతో అధ్యయనం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గవర్నర్ తన సతీమణి సుధాదేవ్‌వర్మతో కలిసి గురువారం భూదాన్‌పోచంపల్లికి విచ్చేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వారి వెంట ఉన్నారు. గవర్నర్ దంపతులు ముందుగా టూరిజం పార్కు పక్కనే ఉన్న వినోబా భావే మందిరం వీధిలో ఉన్న చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి.. వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇక్కత్ మ్యూజియానికి వెళ్లి.. మగ్గాలపై కార్మికులు పనిచేస్తున్న తీరును పరిశీలించారు. తర్వాత సమావేశ మందిరంలో చేనేత కార్మికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. 'మా స్వస్థలం త్రిపురలో ఉన్నప్పుడు పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల గురించి తరచూ వినేవాళ్లం. ఇక్కడి కార్మికులు చేతితో చీరలు తయారు చేస్తారని, మంచి నాణ్యత కలిగి ఉంటాయని చెప్పుకొనేవారు. ఉత్తరాది రాష్ట్రాల్లో చేతితో ఇంత నైపుణ్యంతో తయారు చేసే కార్మికులు తక్కువే' అని గవర్నర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు కల్పిస్తున్న నేతన్న భరోసా, బీమా, త్రిఫ్ట్ పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని, ఇతర రాష్ట్రాల్లో ఈ పథకాల అమలుకు కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు పోచంపల్లి వస్త్రాలను ఫ్యాషన్ షోలో ప్రదర్శించడం వల్ల 30 శాతం అమ్మకాలు పెరిగాయంటూ కార్మికులు తనతో ప్రస్తావించారని, ఇదెంతో శుభపరిణామమని గవర్నర్ పేర్కొన్నారు. ముగ్గురు కార్మికులకు నేతన్న రుణాల కింద రూ.5 లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి జిల్లాకు రూ.2.17 కోట్ల విలువైన చెక్కులు అందించారు. ఈ కార్యక్రమాల్లో చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఆ శాఖ ఏడీ శ్రీనివాసరావు, కలెక్టర్ హనుమంతరావు, భువనగిరి డీసీపీ అంక్షాంశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక పథకానికి ఒక్క రోజులో రూ.10వేల కోట్లు.. రికార్డే!

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: తల్లికి వందనం పథకం కింద గురువారం ఒక్కరోజే రూ.10వేల కోట్లు విడుదల చేయడం ప్రజలకు ఇచ్చిన హామీల్ని ఎన్ని ఇబ్బందులున్నా అమలుచేయాలన్న తమ సంకల్పానికి నిదర్శనమని చంద్రబాబు తెలిపారు. "ఈ పథకం కింద 67లక్షల మంది విద్యార్థులకు... ఈ ఏడాది రూ.10,091 కోట్లు వెచ్చిస్తున్నాం. దానిలో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళుతుంది. గత ప్రభుత్వం 42,61,965 మందికి అమ్మఒడి అమలుచేస్తే... మేం 24,65,199 మందికి అదనంగా ఇస్తున్నాం. వాళ్లు ఏడాదికి రూ.5,540 కోట్లు వెచ్చిస్తే మేం... రూ.8,745 కోట్లు ఖర్చుచేస్తున్నాం" అని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ 6 హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని గురువారం నుంచి అమలు చేస్తున్న సందర్భంగా ఆయన ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు.

*** నలుగురు పిల్లలున్నా...**

నలుగురు పిల్లలున్నా పథకం వర్తింపజేస్తున్నామని సీఎం తెలిపారు. నలుగురు పిల్లలున్న తల్లులు 20,053 మంది ఉన్నారని, వారి పిల్లలు 80,212 మందికీ పథకం అందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం తాను చెబుతున్న జనాభా నిర్వహణ (పాపులేషన్ మేనేజ్‌మెంట్) దిశగా కీలకమైన ముందడుగుగా పేర్కొన్నారు. "జపాన్‌లో జనాభా తగ్గిపోవడం వల్ల 90 లక్షల ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. భారత్‌లోనూ మరణాల సంఖ్యకు తగ్గట్టుగా జననాలు లేవు. సంతానసాఫల్య రేటు 2.1% ఉంటేనే జనాభా సమతుల్యత సాధ్యమవుతుంది. కానీ ప్రస్తుతం అది 1.9కి వచ్చేసింది. మన రాష్ట్రంలో 1.5 ఉంది. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చేయాలన్నాం. ఇప్పుడు జనాభా పెంచాలని చెబుతున్నాం. ఆదాయం లేనప్పుడు ఎక్కువమంది పిల్లల్ని పెంచలేమన్న భావనలో కొందరు ఉన్నారు. అలాంటివారికి వెసులుబాటు కల్పించేలా ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం అమలుచేస్తున్నాం" అని తెలిపారు.

# ఒక పథకానికి ఒక్క రోజులో రూ.10వేల కోట్లు.. రికార్డే!

అమరావతి: తల్లికి వందనం పథకం కింద గురువారం ఒక్కరోజే రూ.10వేల కోట్లు విడుదల చేయడం ప్రజలకు ఇచ్చిన హామీల్ని ఎన్ని ఇబ్బందులున్నా అమలుచేయాలన్న తమ సంకల్పానికి నిదర్శనమని చంద్రబాబు తెలిపారు. "ఈ పథకం కింద 67లక్షల మంది విద్యార్థులకు... ఈ ఏడాది రూ.10,091 కోట్లు వెచ్చిస్తున్నాం. దానిలో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళుతుంది. గత ప్రభుత్వం 42,61,965 మందికి అమ్మఒడి అమలుచేస్తే... మేం 24,65,199 మందికి అదనంగా ఇస్తున్నాం. వాళ్లు ఏడాదికి రూ.5,540 కోట్లు వెచ్చిస్తే మేం... రూ.8,745 కోట్లు ఖర్చుచేస్తున్నాం" అని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ 6 హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని గురువారం నుంచి అమలు చేస్తున్న సందర్భంగా ఆయన ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు.

**నలుగురు పిల్లలున్నా...**

నలుగురు పిల్లలున్నా పథకం వర్తింపజేస్తున్నామని సీఎం తెలిపారు. నలుగురు పిల్లలున్న తల్లులు 20,053 మంది ఉన్నారని, వారి పిల్లలు 80,212 మందికీ పథకం అందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం తాను చెబుతున్న జనాభా నిర్వహణ (పాపులేషన్ మేనేజ్‌మెంట్) దిశగా కీలకమైన ముందడుగుగా పేర్కొన్నారు. "జపాన్‌లో జనాభా తగ్గిపోవడం వల్ల 90 లక్షల ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. భారత్‌లోనూ మరణాల సంఖ్యకు తగ్గట్టుగా జననాలు లేవు. సంతానసాఫల్య రేటు 2.1% ఉంటేనే జనాభా సమతుల్యత సాధ్యమవుతుంది. కానీ ప్రస్తుతం అది 1.9కి వచ్చేసింది. మన రాష్ట్రంలో 1.5 ఉంది. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చేయాలన్నాం. ఇప్పుడు జనాభా పెంచాలని చెబుతున్నాం. ఆదాయం లేనప్పుడు ఎక్కువమంది పిల్లల్ని పెంచలేమన్న భావనలో కొందరు ఉన్నారు. అలాంటివారికి వెసులుబాటు కల్పించేలా ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం అమలుచేస్తున్నాం" అని తెలిపారు.

**వాళ్లతో మాకు పోలికేంటి?**

సంక్షేమపథకాల అమల్లో వైకాపా ప్రభుత్వానికీ, తమ ప్రభుత్వానికీ పోలికే లేదని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఎన్టీఆర్ భరోసా కింద రూ.12,370 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నాం. వాళ్లు సంవత్సరానికి రూ.21,630 కోట్లు ఖర్చు పెడితే మేం... రూ.34వేల కోట్లు ఖర్చుపెట్టాం. గత ప్రభుత్వం రైతులకు రూ.7,500 ఇస్తే... మేం రూ.14వేలు (కేంద్రం ఇచ్చేదాంతో కలిపి రూ.20 వేలు) ఇస్తున్నాం.

# సాక్షి ఛానల్‌లోనే నాకు గుర్తింపు

అమరావతి: 'సాక్షి టీవీలోనే నాకు గుర్తింపు ఇస్తున్నారు. అందుకే ఆ ఛానల్‌లోనే చర్చల్లో పాల్గొంటున్నా. ఈ క్రమంలోనే అమరావతి మహిళలపై అలా మాట్లాడా' అని మురికి వ్యాఖ్యల కేసులో అరెస్టైన పాత్రికేయుడు వీవీఆర్ కృష్ణంరాజు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం. 'చంద్రబాబు, తెదేపాపై నాకు తీవ్ర వ్యతిరేక భావన ఉంది. అందుకే సాక్షి ఛానల్‌లో నిర్వహించే చర్చా కార్యక్రమాలకు కొమ్మినేని శ్రీనివాసరావు నన్ను పిలిచేవారు. అలా అతనితో సాన్నిహిత్యం ఏర్పడింది. చర్చా కార్యక్రమాల్లో నాకు ఆయన బాగా ప్రాధాన్యమిస్తున్నారు. అందుకే కూటమి ప్రభుత్వంపై, అమరావతిపై విమర్శలు చేస్తున్నా' అని చెప్పినట్లు తెలిసింది. కృష్ణంరాజును బుధవారం అరెస్టు చేసిన పోలీసులు..రాత్రంతా నల్లపాడు పోలీసు స్టేషన్‌లో ఉంచి సుదీర్ఘంగా విచారించారు. ముందస్తు నేరపూరిత కుట్రలో భాగంగా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా అని ప్రశ్నించగా సమాధానాలు చెప్పకుండా దాటవేసినట్లు సమాచారం.

**అరకొర అధ్యయనంతోనే..**

'సాక్షి టీవీ ఛానల్ నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో గత కొన్ని రోజులుగా నేను మాట్లాడుతున్న అంశాలపై నా శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులూ అభ్యంతరం వ్యక్తం చేశారు. నేను మొండివాడిని కావడంతో పెద్దగా పట్టించుకోలేదు. నా అభిప్రాయాలను మరింతగా ఘాటుగా చెప్పాలనే అరకొర అధ్యయనంతో.. అమరావతి మహిళలపై వివాదాస్పదంగా మాట్లాడా' అని కృష్ణంరాజు పోలీసులకు చెప్పినట్లు తెలిసింది.

# పోస్ట్ మెట్రిక్ బాలికల కళాశాల, ఫ్రీ మెట్రిక్ పాఠశాలలను సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి

ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్, ఫ్రీ మెట్రిక్ ప్రారంభమైనందున విద్యార్థినీ విద్యార్థులు సెలవులు ముగించుకొని అందరూ పాఠశాలలకు చేరుకునేలా సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం కొత్తగూడెంలోని పోస్ట్ మెట్రిక్ బాలికల కళాశాల, ఫ్రీ మెట్రిక్ పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలల్లోని హాస్టల్ గదులు డార్మెట్రీ, డైనింగ్ హాల్, బాత్రూమ్స్, వంటగది, వసతి గృహాలలోని పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ముగించుకొని విద్యార్థినిలు అందరూ వారి వారి పాఠశాలలకు వచ్చే విధంగా సంబంధిత హెచ్ఎంలు వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి తల్లిదండ్రులకు తెలియజేసి సోమవారం నాటికి 100% పిల్లలందరూ వారి ఇన్స్టిట్యూషన్ లో ఉండాలని, పిల్లలు రాగానే వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పరిసరాల చుట్టూ శుభ్రం చేయించాలని, డ్రైనేజీలు, బాత్రూములు, అన్ని శుభ్రంగా ఉంచి పిల్లలకు సురక్షితమైన మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలని, నూతన మెనూ ప్రకారం తప్పనిసరిగా వారికి ఆహారం అందించాలని, వసతి గృహాలు చాలా పురాతనంగా ఉన్నందున ఏమైనా రిపేర్లు



ఉంటే వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి తనకు సమర్పించాలని అన్నారు. విద్యార్థినిలకు మాత్రము ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వార్డెన్ పై ఉందని, వారం రోజులు పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను సంబంధిత ఏఎన్ఎంలు గమనిస్తూ ఉండాలని, ఎవరైనా అస్వస్థత గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడుతూ వేసవి సెలవులకు సొంత ఊర్లకు వెళ్లి వచ్చినందున ప్రస్తుతం వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే వార్డెన్ కు తెలియజేయాలని, చదువు పట్ల మాత్రం నిర్లక్ష్యం వహించకుండా ఇప్పటినుంచే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, పోస్ట్ మెట్రిక్, ఫ్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ మార్కెట్ లో పర్యటించిన కార్పొరేటర్ బొంతు..



ప్రజాస్ఫూర్తి, కాప్రా: చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ మార్కెట్ లో అధికారులతో కలిసి పర్యటించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఈ సందర్భంగా మార్కెట్ పైకప్పు లీకేజి మరమత్తులు , పెయింటింగ్ చేయించాలని కోరిన వెండర్స్ , మార్కెట్ కమిటీ సభ్యులు. త్వరలోనే చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ , ఏ ఈ స్వరూప ,కుషాయిగూడ మార్కెట్ కమిటీ సభ్యులు నందగారి లక్ష్మీనారాయణ, పారేల్లి చంద్రయ్యా, ఐత రమేష్,ఆంజనేయులు, వెంకటేష్ ,కుందనపల్లి యాదగిరి, పల్లె రాజేష్, పి. కల్పన, పి. కల్పన, పి.సత్యనారాయణ, మామిడాల రాములు,కందగట్ల రాజు,కనక రాజు,కూరపాటి బాబు,శ్రావణి,వెంకటమ్మ, భవాని, కవిత తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సన్మానించిన జెబి శౌరి



ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: టీపీసీసీ జనరల్ సెక్రటరీ గా నియమితులైన నాగా సీతారాములును టీపీసీసీ సభ్యులు జెబి శౌరి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నర్సింహారావు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు ఎండి గౌస్ మొయినుద్దీన్, కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రియదర్శిని డిగ్రీ కళాశాలకు 4 బంగారు పథకాలు







ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవము సందర్భంగా ప్రకటించిన బంగారు పథకాలలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలకు 4 బంగారు పథకాలు వచ్చినట్టు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలియజేసినారు 2016 విద్యా సంవత్సరమునకు బిఎస్సి విద్యార్థిని కాజా శ్రావణి కి, 2017 విద్యా సంవత్సరమునకు బీకాం విద్యార్థిని పబ్బ వినీతకు రెండు బంగారు పథకాలు, 2021 విద్యా సంవత్సరమునకు బిఎస్సి నుంచి బ్లెస్సి లీషా లకు బంగారు పథకాలు వచ్చినట్లు వీరికి జులై 7వ తేదీన కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో రాష్ట్ర గవర్నర్ బంగారు పథకాలు ప్రధానం చేయనున్నారని కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్, శ్రీరామనేని చలపతిరావు, డాక్టర్ నయీం పాషా తెలియజేసినారు ఈ సందర్భంగా పథకాలు వచ్చిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నవీన్ బాబు అభినందిస్తూ ఇంతటి విజయానికి కారణమైన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత

# తల్లిదండ్రులతో పాటు సమాజంపై ఉంది

ప్రజాస్ఫూర్తి, కాప్రా : బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని బాలసంఘం మరియు ఏఐవైఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మల్లాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు బడిలో అనే నినాదంతో చిన్నారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, బాల సంఘం కన్వీనర్ అజీమ్ పాషా లు మాట్లాడుతూ మన దేశంలో పద్నాలుగు సంవత్సరాలు లోపు బాల బాలికలతో ఎలాంటి పనులు చేయకూడదని బాల కార్మిక వ్యతిరేక చట్టాన్ని 1986లో దేశంలో తీసుకురావడం జరిగిందన్నారు. వారిని నిర్బంధంగా బడిలో చేర్పించాలని.. నిర్బంధ విద్య ప్రవేశపెట్టడం, బాలల పోషణకు, వారి మానసిక, శారీరక పెరుగుదలకు ఉపయోగపడే ఆహారాన్ని అందించడం లాంటి చర్యలు చేపట్టడం, వారు చేస్తున్న సంస్థల్లో యజమానుల నుండి పెనాల్టీ




రూపంలో వసూలు చేసి బాలకార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుటకు అందించాలని చట్టంలో పేర్కొనటం జరిగిందన్నారు. రెవెన్యూ, కార్మిక శాఖలు పర్యవేక్షిస్తూ బాల కార్మిక కుటుంబాలలో అవేర్నెస్ తీసుకొస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంపై ఉన్నదని వారు అన్నారు. బాలలకు జీవించే హక్కు, విద్యాహక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపై హక్కులు ఉన్నాయని అన్నారు. సామాజిక పరిస్థితులపై మాతృమూర్తులు అవగాహన పెంపొందించుకుని బిడ్డలను సరైన రీతిలో పెంచినప్పుడే శక్తివంతులైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఏ సమాజమైతే మానవ హక్కుల్లో భాగంగా బాలల హక్కులకు భద్రత కల్పిస్తుందో ఆ సమాజమే ఉన్నత సమాజమని వారు ఉద్ఘాటించారు. బాల కార్మికులు పేదరికం వల్ల పిల్లలు తమ మనుగడ కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు మూల్యంగా వారి శారీరక, మానసిక పెరుగుదల సక్రమంగా ఉండదన్నారు. వారిలో సహజంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలు నశిస్తాయని. తల్లితండ్రులు యజమానుల దగ్గర తీసుకున్న అప్పు కోసం పిల్లలని తాకట్టు పెట్టుట వలన వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. అదేవిధంగా పెద్దలు చేయాల్సిన పనుల్లో పిల్లలకు తక్కువ వేతనం వెచ్చించి పని చేయించుకోవచ్చని వారిని నియమించుకుంటారని, పిల్లలను పనిలో పెట్టుకోవడాన్ని సమాజం వ్యతిరేకించిన నాడే దీనికి పరిష్కార మార్గం దొరుకుతుందని వారు అన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పౌరులంతా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, బాబూ రావు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి బాబు, నేతలు ప్రీతం, సంజు, వికాస్ రెడ్డి, ఆఫ్రోజ్, షోయబ్, సమీర్, మోనిస్, అఖిల్, సత్యం, ఇర్ఫాన్, సల్మాన్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# బడిగంట మోగిన వేళ..!

*** విద్యార్థులతో సందడిగా పాఠశాలలు**

ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: రెండు నెలల తర్వాత జూన్ 12వ తేదీన గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. దీంతో పాఠశాలలో విద్యార్థులతో సందడిగా మారింది. పాఠశాల ప్రారంభం మొదటి రోజు కావడంతో విద్యార్థులు అందంత మాత్రాన్ని పాఠశాలకు వచ్చారు. కొందరు పాఠశాలకు వెళ్లే ముందు దేవాలయాలకు వెళ్లి



ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఈ ఏడాది అంత మంచి జరగాలని వేడుకొన్నారు.

# మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి



*** కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు**

ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులైన నాగా సీతారాములు ను సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు చేస్తున్న కృషిని గుర్తించిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఈ సారి ఆయనకు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా అవకాశం ఇవ్వడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోనే కాక జిల్లా వ్యాప్తంగా ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి ఆయనకు నామినేట్ పదవి ఇవ్వాలన్నారు. యాదవ వర్గానికి చెందిన సీతారాములుకు ఇవ్వడం వల్ల బీసీలకు సమన్యాయం చేసినట్టు అయిందన్నారు. మత్స్య శాఖ అధ్యక్షులు బానోత్ సూర్యం, భక్తుల రమేష్, కార్యదర్శి పిట్టల సాయిలు, మాజీ అధ్యక్షులు లింగం లక్ష్మయ్య, డైరెక్టర్ బానోతు మున్న కోఆప్షన్ సభ్యులు ఎట్టి భాస్కర్ రావు, గౌరవ సభ్యులు అజ్మీర, అము భూక్య లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్,దండు కృష్ణయ్య, వడుగు నరసింహారావు, మల్లిపెద్ది నాగరాజు, చల్ల వెంకటేష్, కోమారి రవీందర్, చేతుల మహేష్, గుగులోతు కోటేష్, భూక్య సంతోష్ తదితరులు నాగా సీతారాములు ను సన్మానించారు.

## పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ




ప్రజా స్పూర్తి,భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పేరెంట్స్ సమావేశము నిర్వహించబడింది. సమావేశములో పాఠశాల ప్రగతి, పనితీరును విశ్లేషించారు. ప్రభుత్వం పాఠశాల విద్య అభివృద్ధికై అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని వాటి గురించి హెచ్ఎం డాక్టర్ ప్రభుదయాల్ వివరించారు. విద్యార్థులందరికీ తల్లిదండ్రుల సమక్షంలో నూతన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించారు. తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శ్రీ గాయత్రి హోమం

ప్రజాస్ఫూర్తి, కాప్రా : శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 202526 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం పురస్కరించుకొని శ్రీ గాయత్రి హోమం నిర్వహించి పాఠశాల తరగతులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండాల శివ కుమార్ గౌడ్, అపర్ణ మరియు పి మల్లికార్జున రెడ్డి , శశికళ దంపతులు



హోమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపతి పూజ, సరస్వతీ పూజ తదనంతరం గాయత్రి హోమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సరస్వతి మాత ఆశీర్వచనం ప్రముఖ పురోహితులతో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ బృందం సత్యనారాయణ , విజయ్ కుమార్ , వినోద్ , లక్ష్మి , కమిటీ సభ్యులు ఉమ రాణి , సి జె. మూర్తి , విజయలక్ష్మి , ప్రభాకర్ పాటశాల ప్రధానాచార్యులు రాధిక ఆచార్యులు విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



ప్రజా స్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో ప్రైవేట్ ఆస్పత్రులలో పలు వ్యాధులతో చికిత్స పొందిన 18 మంది లబ్ధిదారులకు రూ.6,93,000 ల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అందించడంలో కృషి చేస్తున్నారన్నారు. ఎంతోమంది సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆస్పత్రిలలో అప్పులు చేసి, ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, మాధవరావు, హైమావతి, సుందర్ లాల్ కోరి, జయప్రకాష్, రవికాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి పవన్ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ పై కేసు ఎత్తివేయాలి

*** అదనపు డీజిపి, ఐజీలకు టీయుడబ్ల్యూజే వినతి**

జోగులాంబ గద్వాల జిల్లా, (ప్రజాస్ఫూర్తి) : పెద్ద ధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం. రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. గురువారం టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం, అదనపు డీజిపి (శాంతి భద్రతలు) మహేష్ భగవత్, మల్టీజోన్2 ఐజీ సత్యనారాయణలను కలిసి వినతి పత్రాలు అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ జనంసాక్షి పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజు అనగా జూన్ 4న, రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశాడని విరాహత్ పేర్కొంటూ.. హాల్ టిక్కెట్ ను సాక్ష్యంగా చూపించారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలకు సంబంధించి జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ



యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోదైన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్‌పై చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ డిమాండ్ చేసారు. పోలీసు ఉన్నతాధికారులను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజేశ్వరి, హెచ్.యూ.జె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

**విచారణకు ఆదేశాలు**

టీయూడబ్ల్యూజే సమర్పించిన వినతి పత్రంపై అదనపు డీజిపి మహేష్ భగవత్, ఐజీ వి. సత్యనారాయణలు స్పందించారు. వెంటనే విచారణ జరిపించి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆర్థిక భరోసానిస్తుంది

*** బిఆర్ ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) :సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆర్థిక భరోసానిస్తుందని బిఆర్ ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ బి ప్రాంతానికి చెందిన ఎన్.అర్జున్ (24), జీడిమెట్ల డివిజన్ వినాయక్ నగర్ కాలనీకి చెందిన చిన్నారి పలివన్ అజీజ్ (3), దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ వార్డుకు చెందిన తిలక్ జ్యోతి (30) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధులను మంజూరు చేయించారు. అట్టి మంజూరైన ఎల్వోసీ చెక్కులను గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద రూ. 4.30 లక్షల రూపాయల విలువ గల మూడు ఎల్వోసీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరు పేద ప్రజలకు ఆర్థిక భరోసా నిస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. ఆరోగ్య బాగుకై అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యాన్ని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయ్, ఇబ్రహీం బేగ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, బోయిని మహేష్, సంధ్యా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, యాదగిరి, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

హైదరాబాద్: తెలంగాణలో 36 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

* ఎన్.శ్రీధర్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి. గనులశాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు
* లోకేశ్ కుమార్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి
* నవీన్ మిత్తల్ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి
* జ్యోతి బుద్ధప్రకాష్ ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శి
* శశాంక్ గోయెల్ దిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్
* హరిచందన దాసరి హైదరాబాద్ కలెక్టర్
* రాజీవ్‌గాంధీ హనుమంతు రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీ, ఐజీ
* భారతి లక్‌పతి నాయక్ సమాచారశాఖ కమిషన్ కార్యదర్శి
* కిల్లు శివకుమార్ నాయుడు ఆర్అండ్ఆర్ కమిషనర్
* చిట్టెం లక్ష్మి సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శి
* ఇ.నవీన్ నికోలస్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్
* టి.వినయ్ కృష్ణారెడ్డి నిజామాబాద్ కలెక్టర్
* సృజన మహిళాశిశుసంక్షేమశాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు
* ఎల్.శివశంకర్ వ్యవసాయ సహకార శాఖసంయుక్త కార్యదర్శి, విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు
* కె.హైమావతి సిద్దిపేట కలెక్టర్

పి.గౌతమ్ సింగరేణి డైరెక్టర్
వాసం వెంకటేశ్వర్‌రెడ్డి ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్
కె.నిఖిల మత్స్యశాఖ డైరెక్టర్
వల్లూరు క్రాంతి పర్యాటకశాఖ ఎండీ
పి.ఉదయ్ కుమార్ ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ సీఈవో
ప్రియాంక ఆల టీజీపీఎస్సీ కార్యదర్శి
పి.ప్రావిణ్య సంగారెడ్డి కలెక్టర్
మిక్కిలినేని మను చౌదరి మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్
అనుదీప్ దురిశెట్టి ఖమ్మం కలెక్టర్
స్నేహ శబరీష్ హనుమకొండ కలెక్టర్
ముజామిల్ ఖాన్ పౌరసరఫరాలశాఖ డైరెక్టర్

## ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

*** బిఆర్ ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని బిఆర్ ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 22వ వార్డుకు చెందిన డ్రీమ్ వ్యాలీ, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1, గ్రీన్ పార్క్ కాలనీవాసులు మాజీ వార్డు సభ్యులు సంధ్యా హనుమంతరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఆయా కాలనీలలో మౌలిక వసతులు అన్ని దాదాపు పూర్తయ్యాయని, అక్కడక్కడ మిగిలిపోయిన సిసి రోడ్డు నిర్మాణం, డ్రీమ్ వ్యాలీ నుంచి ఔటర్ రింగ్ రోడ్డుకు లింక్ రోడ్డు ఏర్పాటు, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 లో మంచినీటి స్టోరేజ్ కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర శివారు మున్సిపాలిటీలైన దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పన చేపట్టడం జరిగిందన్నారు. ఇంకేమైనా పనులు మిగిలిపోయి ఉంటే త్వరలోనే చేపట్టి పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే మౌలిక వసతులైన సిసి రోడ్డు, వాటర్ ట్యాంక్, లింకు రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

## కుషాయిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు పుస్తకములు యూనిఫామ్ ల పంపిణీ

ప్రజాస్ఫూర్తి, కాప్రా : నూతన విద్య సంవత్సరం ప్రారంభం , బడి బాట ను పునస్కరించు కొని జిల్లా పరిషత్ హై స్కూల్ కుషాయిగూడ విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకములను , యూనిఫార్మ్ ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఎంతోమంది ఆదర్శవంతులను తీర్చిదిద్దాయి. ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహోన్నత వ్యక్తులను ఈ ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి అందించాయని, మీరు పట్టుదల తో చదివి అత్యున్నత



స్థానాన్ని చేరు కోవాలని ఆశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి,పాఠశాల సిబ్బంది ,కుషాయిగూడ ప్రజా ప్రతినిధులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పనగట్ల చక్రపాణి గౌడ్, రాజేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం.. పిడుగుపాటుకు ఆరుగురి మృతి



ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజన(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝురి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగుపాట్లకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీత(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం నేల తల్లికి నమస్కరించి పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలానాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.

## విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ , నోట్ బుక్స్ అందజేత



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమైన మొదటి రోజునే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ , నోట్ బుక్స్ అందించడం ఆనందించదగ్గ విషయం అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్లు , పాఠ్య పుస్తకాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా పిల్లలకు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఈ ఉచిత పుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత సమర్థవంతంగా అందరికీ అందుబాటులోకి తీసుకువస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, అంజయ్య యాదవ్, జి.గోపాల్, సత్యనారాయణ, సుధాకర్, లక్ష్మీ, పాఠశాల సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నరసింహులు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఎపీసీ చైర్మన్ లక్ష్మీ, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు జన్మదిన వేడుకలు గురువారం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శాలువాతో సత్కరించారు. అనంతరం మన్నె రాజు తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకట స్వామి, యూసుఫ్, ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, చారి, మహిళా నాయకురాలు దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజేంద్ర పాల్ గౌతం ప్రమాణస్వీకర మహోత్సవం



ప్రజాస్ఫూర్తి, కాప్రా: నూతనంగా నియమించబడిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేంద్ర పాల్ గౌతం ప్రమాణస్వీకరోత్సవ కార్యక్రమం గురువారం డిల్లిలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరిగారి ప్రీతమ్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ లు పాల్గొని నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అచ్యుత్, రమేష్ బాబు, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జల్పల్లి నరేందర్, హైదరాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధేష్ కుమార్, రాష్ట్ర కన్వినర్ అర్షమ్, అశోక్, జీవన్ తధితరులు పాల్గొన్నారు.

# డెలివరీ ఏజెంట్లకు లాంజ్ సదుపాయం.. దేశంలోనే తొలిసారిగా

చెన్నై: వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా రేయింబవళ్లు పనిచేస్తుంటారు గిగ్ వర్కర్లు. ఫుడ్ డెలివరీ, ఇకామర్స్ డెలివరీ ఏజెంట్లుగా సేవలు అందిస్తూ పొట్టపోసుకునేవారు నగరాల్లో వేలాది మందే ఉంటారు. ఎప్పుడైనా కాస్త ఖాళీ దొరికితే చెట్టు నీడనో, రెస్టరంట్ బయటో వేచి ఉండడం మినహా సేద తీరే అవకాశం కూడా ఉండదు. వీరి బాధలను అర్థం చేసుకున్న గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ దేశంలోనే తొలిసారిగా గిగ్ వర్కర్లకు లాంజ్ సదుపాయాన్ని ప్రారంభించింది. ఏసీతో కూడిన రెండు లాంజ్‌లను చెన్నై నగరంలో అందుబాటులోకి తెచ్చింది. ఈ లాంజ్‌ల్లో 25 మంది కూర్చోవడానికి వీలుంటుంది. తాగునీరు, మొబైల్ ఫోన్ల కోసం ఛార్జింగ్ పోర్టులు, వాష్‌రూమ్‌లు వంటి ఏర్పాట్లు ఉంటాయి. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ప్రారంభించిన లాంజ్‌లను పరిశీలించాక.. నగరంలో మరిన్ని అందుబాటులోకి తీసుకురావాలని చెన్నై కార్పొరేషన్ భావిస్తోంది. తమిళనాడు ఆర్థిక మంత్రి తెన్నరసు సైతం తన బడ్జెట్ ప్రసంగంలో లాంజ్‌ల గురించి ప్రస్తావించారు. చెన్నై, కోయంబత్తూరులో ఈ తరహా లాంజ్‌లు ఏర్పాటుచేస్తామని



పేర్కొన్నారు. దేశంలో గిగ్ ఎకానమీ వేగంగా విస్తరిస్తున్న వేళ చెన్నై నగరపాలక సంస్థ తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మరీ ముఖ్యంగా చెన్నైలో ఉండే అసాధారణ ఉష్ణోగ్రతల రీత్యా వేసవిలో పనిచేయడం కష్టంగా ఉంటోందని గిగ్ వర్కర్లు పేర్కొంటున్నారు. తమ కష్టాన్ని గుర్తించినందుకు ధన్యవాదాలంటూ పలువురు డెలివరీ ఏజెంట్లు నగరపాలక సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాత్రి వేళల్లో పనిచేసే వారికి ఇవి మరింత ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొంటున్నారు.

## మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ₹కోటి పరిహారం

దిల్లీ: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ఎయిరిండియా యాజమాన్యమైన టాటా గ్రూప్ స్పందించింది. మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పరిహారం ప్రకటించింది. కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియాగా అందించనున్నట్లు వెల్లడించింది. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా తామే భరిస్తామని తెలిపింది. ఈ మేరకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. "ఎయిరిండియా ప్రమాద ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఆ బాధను వ్యక్తపరచడానికి మాటలు కూడా రావడం లేదు. ప్రమాదంలో ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి




వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ తరఫున రూ.1కోటి అందజేయనున్నాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం'' అని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు.

## 'ఎక్స్'లో నలుపు రంగు డీపీతో.. ఎయిరిండియా సంతాపం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కుప్పకూలిన సంగతి తెలిసిందే. దీనిపై ఎయిరిండియా సంస్థ 'ఎక్స్'లో అధికారిక ఖాతాలో డీపీ మార్చింది. బాధితులకు సంతాపం తెలుపుతూ నలుపు రంగు డీపీ పెట్టింది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు.




వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కేంద్రమంత్రి అమిత్ షా ఘటనాస్థలానికి బయలుదేరారు.



## మృతుల సంఖ్య గురించి అప్పుడే చెప్పలేం: అహ్మదాబాద్ సీపీ

అహ్మదాబాద్: విమాన ప్రమాద ఘటనలో ఎంతమంది మరణించారనే విషయం అప్పుడే చెప్పడం కష్టమని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జీఎస్ మాలిక్ అన్నారు. ప్రమాద సమయంలో విమానంలో సిబ్బందితో కలిపి 242 మంది ప్రయాణిస్తుండగా.. అందులో 11ఏ సీట్లో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడని వెల్లడించారు. అతడికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విమానం జనావాసాల్లో కూలడంతో అక్కడా కొంతమంది చనిపోయి ఉంటారని, ప్రమాద స్థలిలో ఆఫీసులు, ఇళ్లు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తంగా ఎంతమంది చనిపోయారనేది ఇప్పటికిప్పుడు చెప్పడం కష్టమేనని తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్, ఒకరు కెనడాకు చెందిన వారున్నారు. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ప్రమాదం జరిగిన విమానంలో ఉన్నారు. మరోవైపు విమానం కుప్పకూలిన బీజే మెడికల్ కళాశాల హాస్టల్‌లో ఉన్న విద్యార్థుల్లో కొందరు మృతి చెందినట్లు సమాచారం.

## ఇన్‌ఫ్లూయెన్సర్ 'కమల్ కౌర్' హత్య..
# గతంలో ఖలిస్థానీల బెదిరింపులు..!

ఖలిస్థానీ ఉగ్రవాది అర్ష్‌దల్లా నుంచి గతంలో బెదిరింపులు ఎదుర్కొన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కాంచన్ కుమారీ అలియాస్ 'కమల్ కౌర్ భాభీ' మృతదేహం పంజాబ్‌లోని బటిండాలో అనుమానాస్పదస్థితిలో బయపడింది. బచ్చెలోని ఆదేశ్ హాస్పిటల్ సమీపంలోని ఓ కారులో ఆమె మృతదేహాన్ని బుధవారం సాయంత్రం గుర్తించారు. అమెకు ఇన్‌స్టాగ్రామ్ వెరిఫైడ్ ఖాతాలో 3.83 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. మొత్తం 1,351 పోస్టులు చేసింది. దీంతోపాటు ఆమె పలు సోషల్ మీడియా వేదికల్లో చురుగ్గా ఉన్నారు. కొన్ని నెలల క్రితం ఆమెకు గ్యాంగ్‌స్టర్ అర్ష్‌దల్లా నుంచి బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. బటిండా ఎస్పీ నరీందర్‌సింగ్ మాట్లాడుతూ "ప్రాథమిక ఆధారాల ప్రకారం ఒక వ్యక్తి ఆ మృతదేహం ఉన్న కారును పార్క్ చేసి వెళ్లాడు. పోస్ట్‌మార్టం రిపోర్టులో స్పష్టత వస్తుంది. కారు కూడా తప్పుడు రిజిస్ట్రేషన్ ప్లేట్‌తో ఉంది. బాధిత కుటుంబానికి సమాచారం తెలియజేశాం. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఆమె జూన్ 9న లూథియానా నుంచి బటిండాలో ఓ



ప్రమోషనల్ ఈవెంట్‌కు వెళ్లారు. ఆ తర్వాత ఆమె నుంచి కుటుంబసభ్యులకు ఎటువంటి సమాచారం రాలేదు'' అని వెల్లడించారు. వాస్తవంగా కాంచన్ లూథియానాలో నివాసం ఉంటుంది. మృతదేహం కుళ్లిపోయిన దశలో ఉండటంతో.. ఆమెను ఎక్కడో హత్య చేసి ఆస్పత్రి వద్ద ఆ మృతదేహంతో కారును వదిలేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. పార్కింగ్ ప్రాంతం నుంచి దుర్వాసన వస్తుండటంతో మృతదేహాన్ని గుర్తించారు. ప్రస్తుతం ఆమె మృతదేహాన్ని షహీద్ భాయ్ మణిసింగ్ ఆస్పత్రిలో భద్రపర్చారు. సోషల్ మీడియాలో కమల్‌కౌర్‌గా పేరున్న కాంచన్‌కు 30 ఏళ్లు పైబడి వయస్సు ఉంటుంది. ఆమె సోషల్ మీడియాలో ఘాటైన పదాలతో పోస్టు చేస్తుందని పేరుంది. గతేడాది అక్టోబర్‌లో ఆమెకు కెనడాలోని ఖలిస్థానీ వేర్పాటువాది అర్ష్‌దల్లా నుంచి బెదిరింపులు వచ్చాయి. కొన్నిరకాల వీడియోలు పోస్టు చేయడం ఆపేయాలని హెచ్చరించాడు. లేకపోతే వారి కుటుంబసభ్యుల్లో ఒకరిని చంపుతానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో ఆమె మృతి కేసును హత్యగానే పరిగణిస్తూ దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఆమె చివరి పోస్టు మూడు రోజుల క్రితం ఉంది.

## కోటి ఆశలతో భర్తను కలిసేందుకు లండన్‌కు.. నిమిషాల్లో నవవధువు కలలు ఆవిరి

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఎంతో మంది కలల్ని చిదిమేసింది. నిండు నూరేళ్లు భర్తతో జీవితం పంచుకోవాలని ఆశ పడిన ఓ నవ వధువు ఈ ప్రమాదంలో చనిపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. లండన్‌లో ఉన్న తన భర్తను తొలిసారి కలిసేందుకు వెళ్లిన ఆమె జాడ తెలియక తన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రాజస్థాన్‌కు చెందిన ఖుష్బూకు ఇటీవల వివాహమైంది. ఆమె భర్త లండన్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అతడు అక్కడికి వెళ్లాక తొలిసారి భర్తను కలిసేందుకు ఈ నవ వధువు బయలుదేరింది. ఈ



క్రమంలోనే విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆమె మరణించి ఉండే అవకాశం ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆమె జాడ తెలియక కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## కనిపించని 'ఉగ్ర'భయం..
# అమర్‌నాథ్ యాత్రకు దరఖాస్తుల వెల్లువ

పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం ఒక్కసారి స్తంభించిపోయింది. అప్పటికే విహార యాత్రలకు టికెట్లు బుక్ చేసుకున్న వాళ్లు చాలా మంది ప్రయాణాలు రద్దు చేసుకున్నారు. దీని ప్రభావం త్వరలో ప్రారంభం కానున్న ప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్రపైనా పడుతుందని అంతా భావించారు. అయితే, అనుమానాలను పటాపంచలు చేస్తూ.. భారీ సంఖ్యలో యాత్రికులు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. జమ్మూకశ్మీర్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు 3.31 లక్షల మంది అమర్‌నాథ్ యాత్ర కోసం పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. అమర్‌నాథ్ గుహకు చేరుకోవాలంటే 45 కిలోమీటర్ల మేర ట్రెక్కింగ్ చేస్తూ వెళ్లాలి. దీనికి పహల్గాం ఓ బేస్ క్యాంప్‌గా ఉపయోగపడుతుంది. అక్కడికి చేరుకున్న యాత్రికులు కొద్దిసేపు సేదతీరి మళ్లీ ప్రయాణం ప్రారంభిస్తారు. అదే ప్రాంతంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరగడంతో యాత్రికుల సంఖ్య తగ్గుతుందని అధికారులు భావించారు. అయితే, ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు, స్థానికంగా భద్రత పెంపుతో అమర్‌నాథ్ యాత్రకు పెద్ద సంఖ్యలో స్పందన వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జులై 3న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమై ఆగస్టు 9న ముగుస్తుంది. గతేడాది 52 రోజుల పాటు యాత్ర జరగ్గా.. ఈ సంవత్సరం మాత్రం కేవలం 38 రోజుల్లోనే ముగియనుంది. పహల్గాం, బాల్‌తాల్ మార్గాల్లో యాత్రికులను అనుమతించనున్నారు. దాదాపు 5 లక్షల మందికిపై భక్తులు ఈ యాత్రలో పాల్గొంటారని శ్రీ అమర్‌నాథ్ ఆలయ బోర్డు (ఎస్ఏఎస్‌బీ) అంచనావేస్తోంది. అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడిన మంచు లింగాన్ని దర్శించుకోవడాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. దీనిని దర్శిస్తే సాక్షాత్తు పరమశివుడిని దర్శించుకున్నట్లేనని నమ్ముతారు.

# హైదరాబాద్‌లో వారసత్వ కట్టడాల వద్ద మెట్రో పనులపై హైకోర్టు స్టే



హైదరాబాద్: నగరంలో మెట్రో రెండో దశ పనుల్లో భాగంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి పనులు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాంతంలో మెట్రో పనులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వారసత్వ కట్టడాల పరిరక్షణపై ఎలాంటి అధ్యయనం లేకుండా వాటి సమీపంలో హైదరాబాద్ మెట్రో రైల్వే ప్రాజెక్ట్ రెండో దశలో భాగంగా కారిడార్6 పనులు చేపట్టడాన్ని సవాలు చేస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్.. హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో రెండో దశ పనుల కారణంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమాతో పాటు పలు కట్టడాల రక్షణకు ప్రమాదం పొంచి ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మార్గంలో పురాణి హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్పూరా టూంబ్ తదితర నిర్మాణాలున్నాయన్నారు. వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై అధ్యయనం చేయకుండా పనులు చేపట్టడం చెల్లదన్నారు. హెరిటేజ్ రక్షణ నిపుణులు, పట్టణ ప్రణాళికా విభాగం నిపుణులు, పర్యావరణ నిపుణులతో పాటు కమ్యూనిటీ నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీతో అధ్యయనం చేయించాలని కోరారు. తెలంగాణ వారసత్వ కట్టడాల రక్షణ చట్టంతో పాటు కేంద్ర పురావస్తు శాఖ చట్టం నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నాకే పనులను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైల్వే పనులను నిలిపి వేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయడానికి మూడు వారాల గడువు ఇవ్వాలని ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ కోరారు. దీనికి అనుమతిస్తూ తదుపరి విచారణ వరకు చార్మినార్, ఫలక్‌నుమాల సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి పనులను చేపట్టరాదని ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

## కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. కేటీఆర్, కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను అసెంబ్లీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

### జవహర్‌నగర్‌లో విషాదం..

## ఇద్దరు చిన్నారులను మింగేసిన క్వారీ గుంత



హైదరాబాద్: జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి అరుంధతి నగర్‌లో విషాదం చోటు చేసుకుంది. బంధువుల ఇంటికి వచ్చిన ఇద్దరు చిన్నారులు క్వారీలో గుంతలో పడి విగతజీవులుగా మారిన ఘటన అందరినీ కలచివేసింది. గుంటూరుకు చెందిన దుర్గాప్రసాద్(11), కౌకూరుకు చెందిన ఏళ్ల సుబ్రహ్మణ్యం(8) అరుంధతినగర్‌లో ఉండే తమ బంధువుల ఇంటికి వచ్చినట్టు పోలీసులు తెలిపారు. నిన్న మధ్యాహ్నం ఇంటి నుంచి ఆడుకునేందుకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు కనిపించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. జవహర్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో .. రెండు మృతదేహాలు బండబావి క్వారీలో ఉన్నట్టు సమాచారం వచ్చింది. మృతదేహాలను బయటకు తీసి నిన్న అదృశ్యమైన చిన్నారులు సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్‌గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.



## తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభమైన పాఠశాలలు.. విద్యార్థుల సందడి

తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం నేటి నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు.

## నష్టం జరిగాక కాదు.. జరగకముందే స్పందించాలి

### : అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ, ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి పొంగులేటి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్రస్థాయిలో వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణ విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని.. ఆ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు.

*** గతేడాదికి మించి వర్షా లు పడే ఛాన్స్**

ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదాని కంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంత వరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పొంగులేటి సూచించారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాలతో ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.

## తెలంగాణలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు మార్పు



హైదరాబాద్: రాష్ట్రంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులను తెలంగాణ ప్రభుత్వం మార్పు చేసింది. ఈ మేరకు సీఎస్ కె.రామ కృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌ఛార్జి మంత్రులు ఆయా జిల్లాల్లోని ప్రజాపాలనా కార్యక్రమాల అమలును సమీక్షిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

* మహబూబ్‌నగర్ దామోద రాజనర్సింహ
* రంగారెడ్డి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
* వరంగల్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
* హైదరాబాద్ పొన్నం ప్రభాకర్
* నిజామాబాద్ సీతక్క
* కరీంనగర్ తుమ్మల నాగేశ్వరరావు
* ఆదిలాబాద్ జూపల్లి కృష్ణారావు
* మెదక్ వివేక్ వెంకటస్వామి
* నల్గొండ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
* ఖమ్మం వాకిటి శ్రీహరి

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం

*** నందమూరి బాలకృష్ణ**



అమరావతి: గుజరాత్‌లో జరిగిన విమాన ప్రమాదం ఘోర దుర్ఘటన మాటలకందని విషాదమని ప్రముఖ సినీహీరో, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఈ ఘటన యావత్ జాతిని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఘోర ప్రమాదంలో భారతీయులతో పాటు విదేశీయులు మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రయాణీకులతోపాటు సిబ్బంది, విమానం కూలిన చోట మరికొందరు ప్రాణాలు కోల్పోవడం మనసుని కలచివేస్తోందని పేర్కొన్నారు. ఈ జాతీయ విపత్తులో ప్రతి ఒక్కరూ కేంద్రానికి బాసటగా నిలుద్దామంటూ పిలుపునిచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ 171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



## ఏపీ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

అమరావతి: ఏపీలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మే 19 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాలను అధికారులు గురువారం సాయంత్రం విడుదల చేశారు. మొత్తంగా 1,23,477మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 76.14శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రకటించారు. బాలురలో 73.55 శాతం, బాలికల్లో 80.10శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. విద్యార్థులు జూన్ 13 నుంచి 19వ తేదీ వరకు రీకౌంటింగ్/రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రీకౌంటింగ్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.500; రీవెరిఫికేషన్‌కు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## విద్యార్థిని హత్య ఘటనపై విచారణ కొనసాగుతోంది

*** రాయపాటి శైలజ**

అనంతపురం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలికపై అత్యాచారం, ఇంటర్ విద్యార్థిని హత్య ఘటనలు బాధాకరమని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చినందుకే ఇంటర్ విద్యార్థినిని నిందితుడు హత్య చేశాడని ఆమె చెప్పారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని.. నిర్లక్ష్యంగా ఉన్న సీఐని ప్రభుత్వం సస్పెండ్ చేసిందని తెలిపారు. సమాజంలో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని..ఏదైనా తల్లిదండ్రులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో బాలికపై అత్యాచారం ఘటన దారుణమని తెలిపారు. ఈ కేసులో 16 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారన్నారు. మరో ఇద్దరిని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. "ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి. ఏదైనా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. 181కి కాల్ చేయండి.. ప్రభుత్వం అన్ని విధాలుగా రక్షణ కల్పిస్తుంది. సాక్షి ఛానల్ డిబేట్‌లో అమరావతి మహిళలను కించపరిచే వ్యాఖ్యలను జర్నలిస్టులే ఖండించారు" అని రాయపాటి శైలజ అన్నారు.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం..

### భారీగా పతనమైన టాటా గ్రూప్ షేర్లు..!




**ముంబై:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమానం మధ్యాహ్నం 1.38 గంటలకు టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే కూలిపోయింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం తర్వాత టాటా గ్రూప్ షేర్ల స్టాక్ మార్కెట్‌లో భారీగా పడిపోయాయి. సెన్సెక్స్‌లో జాబితా అయిన గ్రూప్‌లోని ప్రధాన కంపెనీలైన టాటా మోటార్స్, టైటాన్, టాటా స్టీల్, టీసీఎస్ షేర్లు భారీ అమ్మకాలు జరిగాయి. టాటా మోటార్స్ షేర్లు 2.98 శాతం పతనంతో రూ.714.45 వద్ద ట్రేడయ్యాయి. టైటాన్ షేర్లు 2.62 శాతం పతనంతో రూ.3448.90 వద్ద, టాటా స్టీల్ 2.44 శాతం పతనంతో రూ.152.60, టీసీఎస్ షేర్లు 1.15 శాతం పతనంతో రూ.3432.00 వద్ద ట్రేడయ్యాయి. అలాగే, భారత్‌లోని ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో (ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్) షేర్లు 3.32 శాతం (రూ. 187.00) తగ్గి రూ. 5444.00 కు చేరాయి. స్పైస్‌జెట్ షేర్లు 2.40 శాతం పతనమై రూ.44.40 కు చేరాయి.

ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్. ఇందులో బిజినెస్ క్లాస్, ఎకానమీ క్లాస్‌లో మొత్తం 254 నుంచి 267 వరకు సీట్లున్నాయి. ఈ విమానం అహ్మదాబాద్ నుంచి దాదాపు 9గంటల ప్రయాణం తర్వాత ఉదయం 10.45 గంటలకు లండన్ సమీపంలోని గాట్విక్ విమానాశ్రయంలో ల్యాండ్ కావాల్సి ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో 12 మంది సిబ్బంది సహా 230 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇందులో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ సైతం ఉన్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఈ విమానం కూలిపోయింది. ఈ విమానం ఆసుపత్రి భవనంపై కూలడంతో వైద్యులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ లండన్‌కు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఇందుకు ఇంకా కారణాలు తెలియరాలేదు.

## యూఎస్ స్టాక్స్‌పై భారతీయ పెట్టుబడిదారుల ఆసక్తి..

### జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు



**న్యూఢిల్లీ:** యుఎస్ స్టాక్ మార్కెట్ ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ కంపెనీలలో కొన్నింటికి ఆతిథ్యం ఇస్తుంది. ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్, జనరల్ మోటార్స్ వంటి కంపెనీలు యూఎస్ స్టాక్ మార్కెట్‌లో ఉంటాయి. ఈ ప్రపంచ దిగ్గజాలలో పెట్టుబడి పెట్టడం వలన మీరు మీ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచవచ్చు మరియు భారత స్టాక్ మార్కెట్ దాటి వారి వృద్ధి ప్రయాణంలో పాల్గొనవచ్చు. భారతదేశంలో అమెరికా స్టాక్ బ్రోకర్లు లేనందున అమెరికా ఈక్విటీలలో పెట్టుబడిదారులు పాల్గొనడానికి సహాయపడటానికి అనేక భారతీయ వేదికలు ఉన్నాయి. భారతీయ పెట్టుబడిదారులు యూఎస్ స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి రెండు ప్రాథమిక మార్గాలను అన్వేషించవచ్చు. ప్రత్యక్ష పెట్టుబడి అంటే యూఎస్ కంపెనీల షేర్లను నేరుగా కొనుగోలు చేయవచ్చు. పరోక్ష పెట్టుబడి అంటే మ్యూచువల్ ఫండ్స్ లేదా ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు) ద్వారా ఎక్స్‌పోజర్ పొందవచ్చు. చాలా మంది భారతీయ బ్రోకర్లు యూఎస్ బ్రోకర్లతో భాగస్వామ్యాలను కలిగి ఉన్నారు. దీని వల్ల మీరు విదేశీ ట్రేడింగ్ ఖాతా ద్వారా యూఎస్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఖాతాను తెరవడానికి మీరు డాక్యుమెంటేషన్‌ను అందించాల్సి ఉంటుంది. కానీ పెట్టుబడి ఉత్పత్తులపై పరిమితులు లేదా ట్రేడింగ్ ఫ్రీక్వెన్సీ వంటి కొన్ని పరిమితులు వర్తించవచ్చని గమనించడం ముఖ్యం. అదనంగా ఇందులో ఉన్న ఛార్జీల గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది. బ్రోకరేజ్ ఫీజులు మరియు కరెన్సీ మార్పిడి ఖర్చులు గణనీయంగా ఉంటాయి. విదేశీ బ్రోకర్ అంటే మీరు చార్లెస్ ష్వాబ్, అమెరిట్రేడ్ లేదా ఇంటరాక్టివ్ బ్రోకర్స్ వంటి భారతదేశంలో పనిచేసే యూఎస్ ఆధారిత బ్రోకర్‌తో నేరుగా విదేశీ ట్రేడింగ్ ఖాతాను కూడా తెరవవచ్చు. ఈ బ్రోకర్లు సాధారణంగా విస్తృత శ్రేణి పెట్టుబడి ఎంపికలను అందిస్తారు. కమిట్ అయ్యే ముందు ఫీజు నిర్మాణం, ట్రేడింగ్ పరిస్థితులను మీరు అర్థం చేసుకోవాలి. యూఎస్ స్టాక్‌లను కలిగి ఉన్న మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా పెట్టుబడిదారులు పరోక్షంగా యూఎస్ మార్కెట్‌లకు బహిర్గతం కావచ్చు. ఈ పద్ధతికి విదేశీ ట్రేడింగ్ ఖాతాను ఏర్పాటు చేయడం లేదా అధిక కనీస డిపాజిట్ అవసరాలను తీర్చడం అవసరం లేదు. మీరు యూఎస్ స్టాక్ సూచీలను ట్రాక్ చేసే ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడి పెట్టడాన్ని కూడా పరిగణించవచ్చు. కొన్ని ఈటీఎఫ్‌లు నేరుగా యూఎస్‌లో జాబితా చేశారు. అలాగే విదేశీ బ్రోకర్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. మరికొన్ని అంతర్జాతీయ సూచీలను ప్రతిబింబించేలా రూపొందించిన భారతీయ ఈటీఎఫ్‌ల ద్వారా కూడా కొనుగోలు చేయవచ్చు.

## అద్భుతం చేసిన పతంజలి..

### ఒక్క ఏడాదిలోనే పెట్టుబడిదారులను ధనవంతులను చేసిన కంపెనీ




**న్యూఢిల్లీ:** బాబా రామ్‌దేవ్ పతంజలి ఫుడ్స్ షేర్లు గత ఒక సంవత్సరంలో విపరీతమైన వృద్ధిని సాధించాయి. ఆ తర్వాత కంపెనీ పెట్టుబడిదారులు ధనవంతులుగా మారారు. బిఎస్ఇ డేటా ప్రకారం.. కంపెనీ షేర్లు దాదాపు 29 శాతం పెరిగాయి. పతంజలి ఫుడ్స్ షేర్లు ఇప్పటివరకు చూసినంత వృద్ధిని అనేక పెద్ద కంపెనీల షేర్లు చూడలేదు. దాదాపు ఒక సంవత్సరం క్రితం కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి రూ. 1300కి చేరుకున్నాయి. ప్రస్తుతం ఇది దాదాపు రూ. 1700కి చేరుకుంది. గత ఏడాది కాలంలో పతంజలి షేర్లు దాదాపు 29 శాతం పెరిగాయి. జూన్ 24, 2024న, పతంజలి షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి రూ.1,302.2కి చేరుకున్నాయి. అప్పటి నుండి కంపెనీ స్టాక్ రూ.373.3 పెరిగింది. డేటాను పరిశీలిస్తే.. జూన్ 11న బిఎస్ఇలో కంపెనీ స్టాక్ రూ.1,675.50 వద్ద ముగిసింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మంచి పెరుగుదలను చూసే అవకాశం ఉంది. స్టాక్ మార్కెట్లో పతంజలి షేర్లు పెరగడం వల్ల కంపెనీ షేర్లలో పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులు చాలా సంపాదించారు. ఎవరైనా ఏడాది క్రితం కంపెనీ షేర్లలో రూ.1,302.2 విలువైన రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే ఆ సమయంలో ఆ పెట్టుబడిదారుడికి దాదాపు 77 షేర్లు వచ్చేవి. ప్రస్తుతం దీని విలువ రూ.1.29 లక్షలు ఉండేది. అంటే పెట్టుబడిదారులు లక్ష రూపాయల పెట్టుబడిపై దాదాపు 29 వేల రూపాయల లాభం పొంది ఉండేవారు.

## పసిడి చేజారినా.. కాంస్యాన్ని ఒడిసిపట్టిన

# యువ షూటర్..!




న్యూయార్క్: భారత స్టార్ షూటర్లు విఫలమైన చోట అమ్మాయిలు పతకాల వేట కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ఎలవేనిల్ వలరివన్ కాంస్యం కొల్లగొట్టగా.. మరో షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా దేశానికి పతకం అందించింది. గురువారం జరిగిన మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో అదరగొడుతూ కాంస్యం గెలుపొందింది.
ఈమధ్యే ఆసియా క్రీడల్లో 453.1 పాయింట్లతో వరల్డ్ రికార్డు నెలకొల్పిన సిఫ్ట్ 8 మంది పోటీపడిన ఫైనల్లో సత్తా చాటింది. పసిడి పతకం వేటలో వెనకబడినా.. కంచు మోతతో దేశం గర్వపడేలా చేసింది.
పంజాబ్‌లోని ఫరీద్‌కోటకు చెందిన సిఫ్ట్ ఈ ఏడాది ఆరంభంలో బ్యూనోస్ ఐర్స్‌లో జరిగిన వరల్డ్ కప్‌లో పసిడి పతకం గెలుపొందింది. అయితే.. పారిస్ ఒలింపిక్స్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచిన తను ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో పతకమే లక్ష్యంగా పోటీపడింది.
క్వాలిఫికేషన్ రౌండ్‌లో రెండో స్థానంలో నిలిచిన సిఫ్ట్ నీలింగ్, ప్రోన్, స్టాండిగ్.. ఈ మూడు పోటీల్లో 592 పాయింట్లు తెచ్చుకుని ఫైనల్‌కు అర్హత సాధించింది. కానీ, స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోవడంతో కాంస్యంతో సరిపెట్టుకుందీ యువ షూటర్. నార్వేకు చెందిన జీనెట్టె హెగ్ డ్యుస్టాడ్ స్వర్ణం ఎగరేసుకుపోయింది. రెండో స్థానంలో నిలిచిన ఎమిలే జేగ్గీ(స్విట్జర్లాండ్) రజతంతో మురిసింది.
పసిడి చేజారినా..
జూన్ 10 మంగళవారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పిస్టల్ ఫైనల్లో వలరివన్ కాంస్యంతో మెరిసింది. పసిడిపై గురి పెట్టిన తను చివరకు కంచుమోత మోగించింది. జర్మనీలోని మ్యూనిచ్ వేదికగా క్వాలిఫికేషన్ రౌండ్‌లో అదరగొట్టిన 25 ఏళ్ల ఈ యువకెరటం స్వర్ణ పతకమే లక్ష్యంగా బరిలోకి దిగింది. అయితే.. 231.2 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది.

## ఇంగ్లండ్ పర్యటనకు మ్యాచ్ విన్నర్

### వన్డే, టీ20లకు భారత స్క్వాడ్ ఇదే..!



**న్యూఢిల్లీ:** భారత మహిళల క్రికెట్ జట్టు త్వరలోనే వన్డే, టీ20ల సిరీస్‌ల కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. రెండు ఫార్మట్ల సిరీస్‌లో విజయమే లక్ష్యంగా పెట్టుకుంది హర్మన్‌ప్రీత్ కౌర్ సేన. అందుకే గురువారం మహిళా సెలెక్షన్ కమిటీ పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. గాయపడిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ షుచీ ఉపాధ్యాయ్ స్థానాన్ని రాధా యాదవ్ భర్తీ చేయనుందని తెలిపారు సెలెక్టర్లు. స్పిన్ ఆల్‌రౌండర్, మ్యాచ్ విన్నర్ అయిన రాధ చేరికతో స్క్వాడ్ మరింత బలోపేతంగా మారింది. ఈ విషయాన్ని గురువారం బీసీసీఐ వెల్లడించింది.

'స్పిన్నర్ షుచీ గాయంతో ఇంగ్లండ్ పర్యటనకు దూరమైంది. నేషనల్ క్రికెట్ అకాడమీలో బీసీసీఐ నిర్వహించిన ప్రీ- క్యాంప్‌లో ఆమె షిన్ బోన్ గాయంతో బాధపడింది. దాంతో ఆమె స్థానంలో రాధా యాదవ్‌ను మహిళా సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది' అని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని టీమిండియా.. ఇంగ్లండ్ జట్టుతో 5 టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది.

**వన్డే స్క్వాడ్:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రానా, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్, అరుంధతీ రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, రాధా యాదవ్.

**టీ20 స్క్వాడ్:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రానా, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్, అరుంధతీ రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, రాధా యాదవ్.

ఇరుజట్ల మధ్య జూన్ 28న నాటింగ్‌హామ్ వేదికగా జరిగే టీ20 మ్యాచ్‌తో సిరీస్ ఆరంభం కానుంది. జూలై 1న రెండో టీ20, ఓవల్ మైదానంలో జూలై 4న మూడో మ్యాచ్ జరగనుంది. మాంచెస్టర్‌లో జూలై 9న నాలుగో టీ20, జూలై 12న బర్మింగ్‌హామ్‌లో ఐదో మ్యాచ్‌తో పొట్టి సిరీస్ ముగుస్తుంది. అనంతరం జూలై 16, 19, 22న ఇరుజట్లు వన్డే సిరీస్‌లో తలపడనున్నాయి.

## లార్డ్స్‌లో వికెట్ల వేట

### రికార్డుల మోత మోగించిన కమిన్స్



**లార్డ్స్:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ రికార్డుల మోత మోగించాడు. లార్డ్స్ మైదానంలో సంచలన స్పెల్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లను వణికించిన ప్యాటీ.. పలు రికార్డులు తన పేరిట రాసుకున్నాడు. లంచ్ తర్వాత డేవిడ్ బెడింగమ్(45) ను ఔట్ చేసిన ఆసీస్ సారథి ఐదో వికెట్‌తో చరిత్రకెక్కాడు.

ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో ఈ ఘనత సాధించిన ఐదో కెప్టెన్‌గా అతడు రికార్డుపుటల్లో చోటు సంపాదించాడు. అంతేకాదు సుదీర్ఘ ఫార్మాట్‌లో 300ల వికెట్ల క్లబ్‌లో చేరాడీ పేస్ గన్. తద్వారా ఈ మైలురాయికి చేరువైన ఎనిమిదో ఆసీస్ బౌలర్‌గా నిలిచాడు కమిన్స్. లార్డ్స్‌లో 5 వికెట్లు తీసిన నాలుగో బౌలర్‌గా కమిన్స్ రికార్డు సృష్టించాడు. డబ్ల్యూటీసీ ఫైనల్లో సఫారీ బ్యాటర్లను క్రీజులో నిలవనీయని ఆసీస్ సారథి.. 6-28తో తమ జట్టును పోటీలోకి తెచ్చాడు. అతడి కంటేముందు ఈ మైదానంలో ఐదేసి వికెట్లు తీసిన వాళ్లు.. గబ్బీ అల్లెన్(ఇంగ్లండ్), బాబ్ విల్స్(ఇంగ్లండ్), డానియల్ వెటోరీ (న్యూజిలాండ్).

భారత్‌పై 1936లో అల్లెన్ రెండు ఇన్నింగ్స్‌ల్లో విజృంభించాడు. తొలుత 5-35తో రాణించిన అతడు రెండో ఇన్నింగ్స్‌లో 5-43తో టీమిండియాను దెబ్బకొట్టాడు. 1982లో బాబ్ కూడా భారత్‌పైనే ఐదు వికెట్ల ప్రదర్శన కనబరిచాడు. 101 పరుగులకే 6 వికెట్లు తీశాడీ వెటరన్. న్యూజిలాండ్ స్పిన్నర్ వెటోరీ 2008లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్ బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. 5-69తో ఆతిథ్య జట్టు నడ్డివిరిచాడీ కివీ బౌలర్.

#### తొమ్మిదోసారి..

సుదీర్ఘ ఫార్మాట్‌లో కమిన్స్ 5 వికెట్ల ప్రదర్శన చేయడం ఇది తొమ్మిదోసారి. దాంతో, సారథిగా అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో మూడో స్థానంలో నిలిచాడీ పేసర్. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్(12 పర్యాయాలు) అగ్ర స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రిచీ బెనాడ్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. భారత స్పిన్నర్ బిషన్ సింగ్ బేడీ 8 పర్యాయాలు ఐదేసి వికెట్ల ప్రదర్శనతో నాలుగో స్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్ దిగ్గజం కౌట్నీ వాల్ష్, జేసన్ హోల్డర్‌లు ఏడుసార్లు టెస్టుల్లో 5 వికెట్ల హాల్‌తో మెరిశారు.

## రెండు రోజుల్లో బీసీసీఐ కీలక సమావేశం..

### ఐపీఎల్ ట్రోఫీ సంబురాలపై ఆంక్షలు..!

**న్యూఢిల్లీ:** యావత్ భారత క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన చిన్నస్వామి తొక్కిసలాట పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విక్టరీ పరేడ్‌లో పాల్గొనేందుకు చిన్నస్వామి స్టేడియానికి వచ్చిన అభిమానుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోవడం అందర్నీ కలచి వేసింది. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకోవాలనుకుంటోంది. ఐపీఎల్ ట్రోఫీ గెలుపొందిన తర్వాత జరిపే విజయోత్సవాలపై మార్గదర్శకాలు జారీ చేయనుందనే వార్తల వినిపిస్తున్నాయి.

చిన్నస్వామి తొక్కిసలాపై విచారం వ్యక్తం చేసిన బీసీసీఐ సెక్రటరీ సైకియా ప్రణాళికా లోపమే ఘటనకు కారణమని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. భద్రతా ఏర్పాట్లు తీసుకొని ఉంటే తొక్కిసలాట జరిగి ఉండేది కాదని ఆయన అభిప్రాయపడ్డాడు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ జూన్ 14 శనివారంనాడు కీలక సమావేశం నిర్వహించనుంది. రాజీవ్ శుక్లా పూర్తి స్థాయి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక జరుగుతున్న తొలి సమావేశం ఇది. ఈ మీటింగ్‌లో దేశవాళీ క్రికెట్ కొత్త సీజన్, వచ్చేఏడాది న్యూజిలాండ్‌తో వన్డే, టీ20 సిరీస్ గురించి చర్చించనున్నారు సభ్యులు. వీటితో పాటు ఐపీఎల్ ట్రోఫీ సంబురాలపై కూడా నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటామని మాట ఇస్తేనే విక్టరీ పరేడ్‌లకు అనుమతివ్వాలని బీసీసీఐ భావిస్తోందట. అంతేకాదు భద్రతా ఏర్పాట్లు సంతృప్తిగా అనిపిస్తేనే విక్టరీ పరేడ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అంశాన్ని బోర్డు పరిశీలించే అవకాశముందట.






#### నిర్లక్ష్యంతోనే తొక్కసలాట..

'ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆర్సీబీ విజేతగా నిలవడంతో కర్నాటక ప్రభుత్వం విక్టరీ పరేడ్‌ను నిర్వహిచింది. జూన్ 3న చిన్నస్వామి స్టేడియంలో సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు బెంగళూరు ఆటగాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు స్టేడియానికి అభిమానులు భారీగా పోటెత్తారు. అసంఖ్యాకంగా వచ్చిన ఫ్యాన్స్‌ను అదుపు చేయడంలో పోలీసులు విఫలం అయ్యారు. 35 వేల మంది సామర్థ్యమే ఉన్న స్టేడియంలోకి అభిమానులను పంపడంలో నిర్వాహకులు స్పష్టమైన ప్రణాళికతో లేరు.

గేట్ నంబర్ 2, 2ఏ, 6, 7, 15, 17, 18, 20, 21 నంబర్ గేట్ల వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 56 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆర్సీబీ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో అందరికి ప్రవేశం ఉచితం అని పోస్ట్ పెట్టడంతోనే అభిమానులు భారీగా స్టేడియానికి వచ్చారు. అందువల్లే తొక్కిసలాట జరిగింది' అని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. తొక్కసలాటలో మరణించిన వాళ్ల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. కర్నాటక ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ సైతం బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు.



# బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి

**టాకీస్:** మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు- సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ-వల ఒక సినిమాతో రీఎంట్రీ- ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.

# టాలీవుడ్‌కి పరిచయ మవుతున్న 'సప్తమీ గౌడ'

## 'కాంతార' బ్యూటీకి తెలుగు తెర కలిసొచ్చేనా ?




టాకీస్: కన్నడ నుంచి ఎప్పటికప్పుడు తెలుగు తెరపైకి హీరోయిన్స్ ఎంట్రీ ఇస్తూనే ఉన్నారు. తమ గ్లామర్‌తో.. నటనతో ఇక్కడ దూసుకుపోతూనే ఉన్నారు. సౌందర్య తరువాత చాలామంది కన్నడ భామలు టాలీవుడ్ కి వచ్చారు. టాలెంటుతో పాటు కొంతమందికి అదృష్టం కూడా తోడు కావడంతో తమ జోరును కొనసాగిస్తున్నారు. అలా ఈ మధ్యలో కన్నడ నుంచి వచ్చిన రష్మిక, ఒక రేంజ్ లో తన సత్తా చాటుతోంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి కొంతకాలంగా పాన్ ఇండియా సినిమాలు పరిగెడుతున్నాయి. దాంతో ఆయా సినిమాలలోని హీరోయిన్స్ కి కూడా మిగతా భాషల నుంచి ఆఫర్స్ రావడం మొదలైంది. అలా కన్నడ వైపు నుంచి వచ్చిన 'కేజీఎఫ్' ద్వారా శ్రీనిధి శెట్టి, 'కాంతార' ద్వారా సప్తమీ గౌడ ప్రేక్షకులను అలరించారు. ఈ బ్యూటీలను టాలీవుడ్ కి పరిచయం చేయడానికి ఇక్కడి మేకర్స్ గట్టిగానే ప్రయత్నాలు చేస్తూ వెళ్లారు.
మొత్తానికి 'హిట్ 3' సినిమాతో శ్రీనిధి శెట్టి టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. తన ఆకర్షణీయమైన రూపంతో ఇక్కడి ప్రేక్షకులను అలరించింది. ఈ నేపథ్యంలోనే సప్తమీ గౌడ కూడా 'తమ్ముడు' సినిమాతో నితిన్ సరసన మెరవనుంది. 'కాంతార' సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ సుందరి, తెలుగు తెరపై ఎప్పుడు కనిపిస్తుందా.. అని ఇక్కడి ఫ్యాన్స్ వెయిట్ చేశారు. వాళ్ల ముచ్చట 'తమ్ముడు'తో తీరనుంది. జులై 4న ఈ సినిమా విడుదలవుతోంది. ఈ సినిమాతో సప్తమి ఇక్కడ గట్టి హిట్టే కొడుతుందేమో చూడాలి మరి.

# సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం

## ప్రమాదంపై హీరో నిఖిల్



**టాకీస్:** మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుదశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.

# హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు



**టాకీస్:** హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ఫ్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట. దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు- మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# బెంగాల్ ఫైల్స్ టీజర్ విడుదల




**టాకీస్:** 'ది కశ్మీర్ ఫైల్స్'తో 1990లలో జమ్మూ-కశ్మీర్‌లో చెలరేగిన తిరుగుబాటును కళ్లకు కట్టేలా చూపించిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఆయన రూపొందించిన తాజా చిత్రం 'ది బెంగాల్ ఫైల్స్'. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒకవేళ మిమ్మల్ని కశ్మీర్ కనుక బాధపెట్టి ఉంటే.. బెంగాల్ మిమ్మల్ని వెంటాడుతుందని టీమ్ పేర్కొంది. బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న నాటి సమస్యలను దర్శకుడు ఈ సినిమాతో వెండితెరపైకి తీసుకువచ్చినట్లు- అనిపిస్తోంది. టీజర్‌లోని సన్నివేశాలు, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకుల హృదయాలను కదిలించేలా ఉన్నాయి.

# శ్రీవారి భక్తి పారవశ్యంలో సురేఖావాణి

**టాకీస్:** సీనియర్ నటి సురేఖా వాణి ఇటీవల ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. అందులో ఆమె తన చేతిపై గోవింద నామాలు, శ్రీవారి పాదాల టాటూను చేయించుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అయితే ఈ వీడియో పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. టాటూ వేయించుకునే సమయంలో సురేఖా వాణి చేసిన ఎక్స్‌ప్రెషన్లు, అరుపులపై కొంతమంది



నెటిజన్లు 'ఇది భక్తి చూపించడమా?' అని 'ఈ భక్తి కన్నా, వీడియోల కోసం చేసే డ్రామా ఎక్కువగా కనిపిస్తుంది' అని విమర్శిస్తున్నారు. మరి కొందరు 'దేవుడితో ఇలా ఆటలు అడటం సరైన పద్ధతి కాదు' అంటూ సలహాలు కూడా ఇస్తున్నారు. మరి కొంత మంది మద్దతుగా స్పందిస్తూ.. ' ప్రతీ ఒక్కరికీ తమ భక్తిని వ్యక్తపరచడానికి వారి ఓ రీతి ఉంటు-ంది, ఇది ఆమె వ్యక్తిగత అభిమానం మాత్రమే.. తక్కువచేసి మాట్లాడడం తగదు' అంటూ కామెంట్‌లు చేస్తున్నారు. మొత్తానికి, సురేఖా వాణి టాటూ వీడియో తో మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నార్మల్ గానే ముందు నుండి కూడా సురేఖా వాణి తన కూతురు సుప్రితల మీద నెటిజన్లు ఎప్పుడూ నెగెటివ్ కామెంట్స్ చేస్తూనే ఉంటారు. ప్రతి విషయంలో వారిద్దరినీ ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు.

# గోపీచంద్ కొత్త మూవీ గ్లింప్స్ విడుదల

**టాకీస్:** టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు- సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రస్టింగ్ గా ఆకట్టుకున్నాయి.




ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై -టె-క్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నాయి. సంకల్ప్ రెడ్డి ÷-టస్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే ఈ మూవీ మొదటి గ్లింప్స్‌తోనే ప్రేక్షకులలో భారీ హైప్ క్రియేట్ చేసింది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.

# క్లబ్‌లో నటి కల్పిక హంగామా.. కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు

### గచ్చిబౌలి ప్రిజం పబ్‌లో కేక్ విషయంలో సిబ్బందితో వాగ్వాదం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన పబ్ యాజమాన్యం




హైదరాబాద్: పబ్‌లో గొడవ చేస్తూ సోషల్ మీడయాలో వైరల్ అయిన నటి కల్పిక గణేశ్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు.
ప్రిజమ్ క్లబ్ యజమాని దీపక్ బజాజ్ ఫిర్యాదు మేరకు 324(4), 352, 351(2) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గత నెల 29న క్లబ్‌కు వెళ్లిన కల్పిక రూ.2,200 బిల్ చేశారు. అందుకు కాంప్లిమెంటరీ కేక్ ఇవ్వాలని సిబ్బందిని కోరారు.
అందుకు వారు నిరాకరించడంతో బిల్ కట్టకుండా హంగామా చేశారని పబ్ యజమాని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతోపాటు మేనేజర్, ఇతర సిబ్బంది అసభ్య ప్రవర్తనంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని, అలాగే క్లబ్‌లోని సామగ్రి ధ్వంసం, పోలీసుల వద్ద కూడా అసత్య ప్రచారాలు చేశారని ఫిర్యాదులో తెలిపారు.
ఈ మేరకు కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.